తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
5 ఫిబ్రవరి 2026





## క్యాన్సర్‌కు ప్రభుత్వాలదే ప్రధాన బాధ్యత : ప్రొఫెసర్ సి. కాసిం

ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద క్యాన్సర్ అవేర్నెస్ ఫ్లాష్ మాబ్



### క్యాన్సర్ మరణశాసనం కాదు

# ముందస్తు గుర్తింపుతో నివారణ సాధ్యం



### క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం : మెగాస్టార్ చిరంజీవి

- కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 4 (జనం సాక్షి) :**
మన జీవనశైలి అధారంగానే మనకు క్యాన్సర్ వస్తుందని దానికి భయపడాల్సిన అవసరం లేదని పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి అన్నారు. వయసుతో సంబంధం లేకుండా వ్యాధులు వస్తున్నాయని ముందస్తు గుర్తింపుతోనే నివారణ సాధ్యమని సూచించారు.

బుధవారం కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిరంజీవి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. క్యాన్సర్ అనేగానే అందరూ జీవితం ముగిసినట్లే అనుకుంటున్నారు కానీ ఇక్కడ ఇంత మంది క్యాన్సర్ వ్యాధిని జయించిన వారి చూస్తుంటే డాక్టర్లు ఎంతో కష్టపడుతున్నారో అర్థమవుతుందన్నారు. మన జీవనశైలి అధారంగానే మనకు వ్యాధులు వస్తుంటాయని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. క్యాన్సర్ అనేది మరణశాసనం కాదని ముందస్తుగా గుర్తిస్తే క్యాన్సర్ ని కూడా జయించి సాధారణ జీవితాన్ని అస్వాధించవచ్చన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని, ఆయా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం కార్యక్రమ నిర్వహాకులు సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ ముధు దేవరశెట్టి మాట్లాడుతూ గతంలో 40నుండి 50 సంవత్సరాల పైబడిన వారికే క్యాన్సర్ వ్యాధి వచ్చేది కానీ ఇప్పుడు వయసు సంబంధం లేకుండా చిన్న వయసుల వారు అంటే 5నుండి 10 ఏళ్ల పిల్లలు కూడా క్యాన్సర్ బారీన పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం జన్యుపరమైన లోపాలు, వంశపరాంపర్యం, రేడియేషన్, రసాయణ పదార్థాలు, ఎరువులు వాడకం, మద్యం, ధూమపానం, ఒత్తిడికి గురై డయాబెటిస్ ఇలా చాలా రకాల కారణాలు ఉన్నాయన్నారు. ప్రజల్లో అవగాన తక్కువ ఉండడంతో క్యాన్సర్ చివరి దశల్లో డాక్టర్ల దగ్గరకి వస్తున్నారని అన్నారు. అవగాహన అనేది చాలా కీలకం, ప్రతి ఒక్కరూ క్యాన్సర్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కోసం కిమ్స్ హాస్పిటల్స్‌లో



# ధరూర్‌లో.. ప్రతీకార హత్య

### పట్టపగలే దాయాది కత్తులతో దాడి

- ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి
- హతుడు ఒక హత్య కేసులో నిందితుడు
- పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన నిందితుడు
- దర్యాప్తు చేస్తున్న ధరూర్ సిఐ రఘు రాములు



**వికారాబాద్ జిల్లా బ్యూరో/ ధరూర్ ఫిబ్రవరి 4 (జనం సాక్షి) :**
తండ్రి హత్య అనంతరం ప్రతీకారంతో రగిలిపోతున్న ఓ యువకుడు పట్టపగలు నడిరోడ్డుపై ప్రతీకార దాడికి పాల్పడ్డాడు. హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఒక వ్యక్తిపై విక్షణరహితగా కత్తితో దాడి చేయడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించింది. ధరూర్ మండలం రాంపూర్ తాండకు చెందిన శంకర్ నాయక్(55) పై పట్ట పగలు అందరూ చూస్తుండగానే కత్తితో ప్రతీకర దాడి జరిగింది. అదే గ్రామానికి చెందిన దయాది సాయికుమార్. ధారూరు ప్రధాన చౌరస్తా కుక్కింద రోడ్డులో బుధవారం పట్టపగలే కత్తితో దాడి చేసి దారుణంగా హత్య చేశాడు . తన తండ్రిని మోహన్ నాయక్ ను గతంలో శంకర్ నాయక్ ను హత్య చేశాడనే ప్రతీకార పగతో రగిలిపోయిన కుమారుడు సాయి, దాయాది శంకర్ నాయక్‌ను కత్తితో కసితీరా పొడిచి హత్య చేశాడు. ధరూర్ పోలీసులు, రాంపూర్ తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం. మండల పరిధిలోని రాంపూర్ తండాకు చెందిన శంకర్ నాయక్ బుధవారం పెన్షన్ డబ్బులు తీసుకునేందుకు ధారూరు చౌరస్తా నుంచి కుక్కిందా రోడ్డుకి ఉన్న పోస్టాఫీసుకు వెళ్తున్నాడు. అదే సమయంలో అదే తండాకు చెందిన సాయి ద్విచక్ర వాహనంపై

### వృద్ధురాలి నగలు కాజేసేందుకే

# వృద్ధురాలి హత్య

- నగలు కాజేసేందుకు పథకం ప్రకారం హత్య
- కళ్లు సేవించి తలపై రాయితో కొట్టిన దారుణం
- సీసీ ఫుటేజ్ ఆధారంగా గుర్తింపు
- పనిమనిషి కవిత అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు



# మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా జరగాలి

- ప్రార్థన స్థలాల్లో ప్రచారం నిషేధం
- రాజకీయ పార్టీలకు అమలు చేసే ఎన్నికల కోడ్ స్వతంత్ర అభ్యర్థులకు వర్తింపు
- జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి



### ఓపెన్ సోర్స్ కృత్రిమ మేధ, కమ్యూనిటీ యాజమాన్యాలను

# కాపాడడమే లక్ష్యం

విశ్వం.ఏఐ, ఎస్ఎఫ్ఎల్‌సీ.ఇన్ రూపొందించిన ముసాయిదా డ్రాఫ్ట్ లైసెన్స్ విడుదల



# మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా జరగాలి

వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 4 (జనంసాక్షి): ఎన్నికల నిబంధనల మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా, సామరస్యంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా సహకరించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రవి అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ బరిలో పాల్గొంటున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళి , ప్రచార సరళి, వివిధ అనుమతులు, ఎన్నికల్లో అభ్యర్థులు ఖర్చు చేస్తున్న వివరాల సమర్పణ తదితర అంశాలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు జి.రవి పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగారని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా ఎన్నికల నిర్వహించుకునేలా అందరి సహకారం అవసరం అన్నారు. అభ్యర్థులు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకునేందుకు అదేవిధంగా మైకుల వినియోగానికి కూడా ముందస్తుగానే అనుమతులు పొందాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ప్రార్థన స్థలాల్లో ప్రచారం చేయకూడదని, వ్యక్తిత్వాన్ని అవమానపరిచే విధంగా ప్రచారాలు నిర్వహించకూడదని ఆయన అభ్యర్థులకు సూచించారు. రాజకీయ పార్టీలతోపాటు స్వతంత్రంగా పోటీచేసే అభ్యర్థులకు కూడా అన్ని నిబంధనలను వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ఓటర్లందరికి బూతు స్థాయి అధికారుల ద్వారా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్లే క్రమంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 17 గుర్తింపు కార్డుల్లో ఏదేని ఒక కార్డును పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చేలా అభ్యర్థులు ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు తెలియజేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కు 48 గంటల ముందుగానే ప్రచారాలు పూర్తి చేసుకోవాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికలు పూర్తి అయిన 45 రోజుల లోపు ఎన్నికల్లో ఖర్చు చేసిన పూర్తి వివరాలను సమర్పించాలని లేనిపక్షంలో గెలిచిన అభ్యర్థుల ఎన్నికను రద్దు చేయడం జరుగుతుందనే విషయాన్ని అభ్యర్థులు గుర్తించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్‌కు ప్రభుత్వాలదే ప్రధాన బాధ్యత : ప్రొఫెసర్ సి. కాసిం



ప్రజలకు క్యాన్సర్ రావడానికి ప్రధాన బాధ్యత ప్రభుత్వాలదే అని ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాసిం పేర్కొన్నారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో విద్యార్థులు క్యాన్సర్ అవేర్నెస్ ఫ్లాష్ మాబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేషనల్ సర్వీస్ స్కీమ్( ఎన్ఎస్ఎస్) ఆర్ట్స్ కళాశాల యూనిట్ తో పాటు ఓఈస్టర్ , ఎస్ కే టి ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాసిం హాజరై మాట్లాడారు. ప్రజలకు క్యాన్సర్ రావడానికి ప్రధాన బాధ్యత ప్రభుత్వాలదేనని పేర్కొన్నారు. విత్తనం నుంచి మొదలుకొని మనం తింటున్న ఆహారం, తాగుతున్న నీరు కలుషితమై పోయిందన్నారు. ఈ నేపథ్యంలో దేశంలో పెద్ద నోట్లను రద్దు చేసిన మాదిరిగానే క్యాన్సర్ కారక ప్లాస్టిక్ ను, భూమిలో– ఆహార పంటల్లో వాడే రసాయనిక ఎరువులను, మందులను నిషేధిస్తూ ప్రభుత్వం చట్టం చేయాలన్నారు. అప్పుడే క్యాన్సర్ ను నివారించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. క్యాన్సర్ రాకుండా ఉండడం కోసం కొంతమంది వ్యక్తులు, కొన్ని సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. అందుకే యూనివర్సిటీలో బర్త్ డే కేకులను ను కట్ చేయవద్దని చెప్తున్నామన్నారు. బర్త్ డే కేకులు, కూల్ డ్రింక్స్ మొదలైన వాటి ద్వారా కూడా క్యాన్సర్ వస్తుందని విద్యార్థులు గుర్తించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన ఆంకాలజిస్ట్ డాక్టర్ సందీప్ కుమార్ తుల మాట్లాడుతూ క్యాన్సర్ ను ముందుగానే పసిగట్టే అవకాశం ఉంటుందని ఇందుకు క్యాన్సర్ స్క్రీనింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ చలమల్ల వెంకటేశ్వర్లు, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. స్వాతి, డాక్టర్ కే బాలు నాయక్, ఎన్ఎస్ఎస్ ఆర్ట్స్ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యాలాల శివానంద్, ఓఈస్టర్ సంస్థ అధ్యక్షులు సునీల్ సింగాడే , ఓయూ సివిల్ సర్వీసెస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వరరావు, సోషియాలజీ బి ఓ ఎస్ చైర్మన్ డాక్టర్ రామ్ షెఫర్డ్ తదితరులు పాల్గొన్నారు.

### క్యాన్సర్ మరణశాసనం కాదు
## ముందస్తు గుర్తింపుతో నివారణ సాధ్యం

క్యాన్సర్ ఫైట్ సపోర్ట్ గ్రూప్ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చికిత్స పొందిన అనంతరం సాధారణ జీవితం గడుపుతున్న రోగులు ఏకమై ముందుకు వచ్చి, క్యాన్సర్ పూర్తిగా నయం అయ్యే వ్యాధేనని, చికిత్స పట్ల భయం అవసరం లేదన్న సందేశాన్ని సమాజానికి చాటి చెప్పాలనేది

**ఈ గ్రూప్ ఉద్దేశం అన్నారు.**

క్యాన్సర్ చికిత్స కోసం అనేక రకాలైన అత్యాధునికి చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. చికిత్స చేయించుకున్న తర్వాత కూడా ఎక్కువకాలం బ్రతికే అవకాశం ఉందన్నారు. సమాజంలోకి ఈ విషయం వెళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందని చెప్పారు. అనంతరం క్యాన్సర్‌ను జయించిన వారు తమ అనుభవాలను వెల్లడించారు. ఈ కార్యక్రమం లో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సంబిత్ సాహు, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ నరేందర్ కుమార్ తోట తదితరులు పాల్గొన్నారు.

### ఓపెన్ సోర్స్ కృత్రిమ మేధ, కమ్యూనిటీ
## యాజమాన్యాలను కాపాడడమే లక్ష్యం



**హైదరాబాద్, ఫిబ్రవరి 4(జనంసాక్షి) :** కృత్రిమ మేధ రంగంలో పారదర్శకత, కమ్యూనిటీ యాజమాన్యాలను కాపాడుతూ, డేటా వినియోగం, ఓపెన్ సోర్స్ లైసెన్సులకు సంబంధించి ప్రస్తుతం ఉన్న లోపాలను సవరించే లక్ష్యంతో రూపొందించిన క్రొత్త ముసాయిదా లైసెన్సను, ఐఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన చర్చాగోష్టిలో సంప్రదింపుల కోసం విడుదల చేశారు. 'ఏఐపై నమ్మకం, దాని వాడకంలోని భద్రత: కోడింగ్ నుంచి రూపకల్పన వరకు మన అవగాహన' పేరిట, జరిగిన ఈ సమావేశం, విశ్వం.ఏఐ (స్వేచ్ఛ, ఐఐఐటీ హైదరాబాద్ల ఉమ్మడి ప్రయత్నం), ఎస్ఎఫ్ఎల్సీ.ఇన్ (సాఫ్ట్‌వేర్ ఫ్రీడమ్ లా సెంటర్, ఇండియా), ఎఫ్ఓఎస్ఎస్ యునైటెడ్, లైనక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. స్వేచ్ఛ వ్యవస్థాపకులు, విశ్వం.ఏఐ సెంటర్ హెడ్, చీఫ్ టెక్నాలజిస్ట్ కిరణ్ చంద్ర యార్లగడ్డ మాట్లాడుతూ ఫ్రీ అండ్ ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ ఉద్యమం చరిత్రలో అత్యంత విజయవంతమైన సామూహిక ప్రయత్నాలలో ఇది ఒకటన్నారు. సాఫ్ట్‌వేర్ ఫ్రీడమ్ లా సెంటర్, ఇండియా (ఎస్ఎఫ్ఎల్సీ. ఇన్), లీగల్ డైరెక్టర్ ప్రశాంత్ సుగతన్ మాట్లాడుతూ రూపకర్తల హక్కులను కాపాడడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. పెద్ద టెక్ కంపెనీలు, కమ్యూనిటీ చేసిన కృషిని, కనీస గుర్తింపు ఇవ్వకుండా వాడుకోవడాన్ని అరికట్టడానికి, అలా వాడుకోగా వచ్చిన ఫలితాన్ని తమ గుప్పిట్లో పెట్టుకోకుండా చూడడానికి మనకు ఒక లైసెన్స్ అవసరమని అన్నారు.

## ధరూర్‌లో ప్రతీకార హత్య..!

వచ్చి వెనుక నుంచి శంకర్ నాయక్‌ను బైక్ తో ఢీ కొట్టాడు. కిందపడిన శంకర్ నాయక్‌పై సాయి కత్తితో వరుసగా దాడి చేశాడు. ఈ దాడిలో శంకర్ నాయక్ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. హత్య అనంతరం నిందితుడు సాయి నేరుగా ధారూరు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి శంకర్ నాయక్‌ను హత్య చేసినట్లు పోలీసులకు చెప్పి లొంగిపోయాడు. హత్య చేసిన నిందితులు ఇచ్చిన సమాచారంతో ధరూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ రఘురాం, ఎస్ఐ రాఘవేందర్‌లు శవ పంచనామా నిర్వహించి ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**తన తండ్రిని చంపినందుకు హత్య**

తన తండ్రిని హత్య చేశాడనే పగతోనే సాయి ఈ ప్రతీకార హత్య చేసినట్లు తండావాసులు చెబుతున్నారు. గత ఏడాది ఆగస్టులో రాంపూర్ తండాలో సాయి తండ్రి మోహన్ నాయక్‌ను దాయాదులైన శంకర్ నాయక్, లక్ష్మీబాయి, వారి కుమారుడు రాజేష్ కలిసి శంకర్ నాయక్ తలపై దాడి చేసి హత్య చేశారు. ఈ కేసులో నిందితులు జైలుకు వెళ్లి ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యారు. అయితే తండాకు రాకుండా దూర ప్రాంతంలో ఉంటున్నారు. ఈ క్రమంలో బుధవారం ధారూరుకు వచ్చిన శంకర్ నాయక్‌ను పథకం ప్రకారం కాపుకాసిన సాయి, ద్విచక్ర వాహనంతో ఢీకొట్టి అనంతరం కత్తితో పొడిచి హత్యన్నట్లు ప్రచారం జరుగుతోంది.

**ధరూర్ సిఐ రఘు రాములు వివరణ:**

దారులు మండల కేంద్రంలో బుధవారం 12 గంటలకి కుక్కిందా వెళ్లే రోడ్లో ఒక వ్యక్తిని హత్య చేసినట్లు తెలవడంతో సంఘటన స్థలానికి వెళ్లి సాక్షాలు సేకరించడం జరిగింది మృతుడు దారులు మండల్ రాంపురం గ్రామానికి చెందిన శంకర్ నాయక్ (55) మృతి చెందాడు. 2025 ఆగస్టులో ఒక హత్య కేసులో ఏటుగా ఉన్న శంకర్ నాయక్ మృతి చెందినట్లు నిర్ధారణ అయింది. ఉదయాన్నే వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపారు.

## దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



**సికింద్రాబాద్(జనం సాక్షి);** దాసారం గుడిసె వాసులపై దాడులకు పాల్పడి న వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సనత్ నగర్ లోని దాసారం బస్తీ గుడిసె వాసులపై ప్రయివేట్ వ్యక్తులు దాడి చేసిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకో వాలని ఎస్సార్ నగర్ సీఐ శ్రీనివాస్ రెడ్డి ని ఆయన ఆదేశించారు. గత 30 సంవత్సరాల నుండి ఇక్కడే గుడిసె లు వేసుకొని జీవనం సాగిస్తున్న వీరిని ఇక్కడి నుండి ఖాళీ చేయించి ఈ స్థలాన్ని ఆక్రమించాలని కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తూ వస్తున్నారని వివరించారు. గుడిసె వాసులను ఖాళీ చేయించేందుకు భయ భ్రాంతులకు గురిచేసిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. గుడిసె వాసుల జోలికి వెళ్లవద్దని ఇటీ వల కోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ పేపర్ ను సీఐకి అందజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# వృద్ధురాలి నగలు కాజేసేందుకే వృద్ధురాలి హత్య

**నిజాంపేట్ ఫిబ్రవరి 4(జనంసాక్షి) :** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 2వ తేదీ సాయంత్రం వృద్ధురాలి హత్య జరిగిన సంఘటన విధితమే. సంఘటన స్థలం కు వెళ్లిన పోలీసులు అదే రోజు కేసు నమోదు చేసుకుని దుండిగల్ సిఎస్ పోలీసులతో పాటు ఎస్ఓటి పోలీసులు దర్యాప్తు కొనసాగించిన నేపథ్యంలో 24 గంటల్లోనే సిసి ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు కొనసాగించి హత్య చేసింది మహిళా నిందితురాలు గా గుర్తించారు. ఇంటిలో పనిచేసే మహిళా కవిత అని గుర్తించి అరెస్టు చేసి బుధవారం ఏసీపీ శంకర్ రెడ్డి నేతృత్వంలో విలేకరుల సమావేశం నిర్వహించి మహిళను రిమాండ్ కు తరలించారు. ఏసిపి వివరాల ప్రకారం

చర్చి గాగిల్లాపూర్ లో సుశీలమ్మ వయస్సు (85) సం" వృద్ధురాలు మనవడితో నివాసం ఉంటుంది. ఇటీవల బాత్రూం నిర్మాణం కొరకు పని మనిషి గా సంగారెడ్డి జిల్లా బోనితి పాలెం గ్రామానికి చెందిన కవిత వయస్సు (36) సం" ఉపాధి పనికోసం వచ్చి పనిమనిషిగా చేరింది. వృద్ధురాలితో పరిచయం పెంచుకొని దగ్గరయింది ఈ క్రమంలో రెండవ తేదీ సోమవారం వృద్ధురాలి మనవడు విధుల్లో కెళ్ళిన తర్వాత సుమారు మూడు గంటలు ప్రాంతంలో వృద్ధురాలు ఒంటరిగా ఉన్న సమయంలో పనిమనిషి కవిత ఎలాగైనా వృద్ధురాలి సొమ్ము కాచేసేందుకు పథకం ప్రకారమే బయటకు వెళ్లి కల్లు సేవించి వచ్చి వృద్ధురాలికి సైతం కల్లు తాగించి మొదట వృద్ధురాలు సుశీలమ్మ తలను గోడకు కొట్టి చెవి దిద్దులు, ఉంగరం తీసుకుంది. వృద్ధురాలు గాయాలతో చేయిలు కదులుతుండడంతో మరల సమీపంలో బండరాయి తీసుకుని తల పైన కొట్టడంతో సుశీలమ్మ అక్కడికక్కడే సోఫా పైన మృతి చెందడం తో వెంటనే నగలతో అక్కడి నుండి వెళ్లి పోయింది. పనిమనిషి కవిత దగ్గరలో ఉన్న ఓ మార్వాడి షాప్ లో నగలు విక్రయించి డబ్బులు తీసుకొని వెళ్లడం జరిగింది. గతంలో ఇదే మాదిరిగా గాగిల్లాపూర్ లో ఓ హత్య జరగడంతో ముందస్తుగా మరింత సీసీ ఫుటేజీలు మెరుగుపరచాలని పోలీస్ అధికారులు ఆదేశాల మేరకు ఆ సమయంలో ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజ్ లు ఈ హత్యకు సైతం ఉపయోగపడినట్లు అధికారులు తెలిపారు. దుండిగల్ పోలీస్ స్టేషన్ సీఐ పీ సతీష్, డిఐఎం బాల్ రెడ్డి. ఎస్ ఓ టి, సిసి ఎస్. సహకారం తో 24 గంటల్లోనే నిందితురాలిని అరెస్ట్ చేయడం జరిగింది. ఎంతో చాకచక్యంతో తొందరగా కేసు చేదించినందుకు. ఈ కేసులో పాల్గొన్న ఎస్ఓటి,ఎస్ఐలు శ్రీనివాస్. రాజేష్. రామ్మోహన్ రెడ్డిలను ఏసీపి శంకర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా కొత్తగా ఇంట్లో పని కోసం వచ్చే వారిని పూర్తి వివరాలు వారి ఆధార్ కార్డు తో సహా తెలుసుకొని తగు జాగ్రత్త లు తీసుకోవాలని తెలిపారు.

# సీనియర్ సిటిజన్స్ క్రీడాపోటీల విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు



**సికింద్రాబాద్(జనంసాక్షి) :** తమ వయసును లెక్క చేయకుండా సమాజానికి తమ వంతు సేవ చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్న సీనియర్ సిటీజన్స్ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం సనత్ నగర్ డివిజన్ లోని మోడల్ కాలనీలో గల సంస్కృతి హాల్ లో సాయి అధ్యక్షతన వివిధ పోటీలలో గెలుపొందిన సీనియర్ సిటీజన్స్ కు ప్రైజ్, సర్టిఫికెట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై బహుమతులను అందించి మాట్లాడారు. వివిధ రంగాలలో వివిధ హోదాలలో పనిచేసి రిటైర్మెంట్ పొందిన తర్వాత అంతా ఐక్యతతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇవే కాకుండా ఎంతో ఉత్సాహంగా క్రీడలలో పాల్గొనడం పట్ల సీనియర్ సిటిజన్ సభ్యులను అభినందించారు. సేవా కార్యక్రమాల తో పాటు మీ ఆరోగ్యం పట్ల కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని కోరారు. రచయిత లను గౌరవించడం, ప్రతిభ కలిగిన వారిని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సీనియర్ సిటీజన్స్ ను ఇప్పటి వరకు ఎక్కడా చూడలేదని చెప్పారు. అందుకే తనకు సీనియర్ సిటీజన్స్ అంటే ప్రత్యేక గౌరవం, అభిమానం ఉందని అన్నారు. నేటి తరం పిల్లలకు మన సంస్కృతి, పండుగల ప్రత్యేకత తెలవదని, విదేశాలలో మన సంస్కృతి, సాంప్రదాయాలను ఎంతో గొప్పగా, పండుగలు ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సంస్కృతి, పండుగల విశిష్టత ను తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా రచయిత లావణ్య ను రసమయి బిరుదు ప్రధానం చేసి సన్మానించారు. అదేవిధంగా కవి బాలరాజ్ యాదవ్ ను సన్మానించారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన వారికి ప్రైజ్ లు, సర్టిఫికెట్ లను పంపిణీ చేశారు.



## పార్టీ కార్యకర్తల కష్టాల్లో పాలుపంచుకోవడం మా బాధ్యత: బీజేపీ నాయకులు మర్రి పురురవ రెడ్డి

**సికింద్రాబాద్(జనంసాక్షి) :** కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకుంటూ, వారి కష్టాలో పాలు పంచు కోవడం తమ బాధ్యత అని బీజేపీ యువ నాయకులు మర్రి పురురవ రెడ్డి అన్నారు. బన్సీలాల్ పేట్ డివిజన్ న్యూ బోలక్ పూర్ ప్రాంతానికి చెందిన అన్నెపాక స్వామి మాతృమూర్తి విజయలక్ష్మి ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. బుధవారం ఆమె దశదిన కర్మ కార్యక్రమానికి మర్రి పురురవ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే అసలైన బలం అని, కార్యకర్తలు బాగుంటేనే పార్టీ బాగుంటుం దని చెప్పారు. ఇలాంటి సంబంధాల వలన కార్యకర్తలకు పార్టీ పట్ల నమ్మకం ఏర్పటు చేసికొని, తాము కూడా పూర్తి అంకితభావంతో పార్టీ కి పని చేయగల్గుతారని తద్వారా పార్టీ అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ బిజెపి నాయకులు గుంటి సత్యనారాయణ, వికాస్, ఎ. కుమార్, గుండ్రమ్ మల్లేశ్, కె. నరేష్, పిట్ల శ్రీనివాస్,బొజ్జ నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి : జెడ్సీకి అరికెపూడి వినతి



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో అనుకున్న స్థాయిలో అభివృద్ధి పరుగులు పెట్టాలని, గ్రేటర్ పరిధిలో అగ్ర తాంబూలం అందుకోవాలని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన అభివృద్ధి పనులనుగూర్చి శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ను బుధవారం జోనల్ కార్యాలయంలో కలిసి చర్చించడం జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి జెడ్సి తో కూలంకషంగా చర్చించడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని జోనల్ కమిషనర్ కోరడం జరిగిందన్నారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని జోనల్ కమిషనర్ కు సూచించడం జరిగిందన్నారు. ప్రజలకు అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టి రవాణా సౌకర్యాలను మెరుగుపరచాల్సిన ఆవశ్యకతను ఎత్తిచూపడం జరిగిందన్నారు. చెరువుల సుందరీకరణ, చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు మరియు పార్క్ ల అభివృద్ధిని చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరగా దీనిపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని అరికపూడి వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## సంతోష్ గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి

### మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు ఫిబ్రవరి 4(జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ యువనేత సంతోష్ గౌడ్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సంతోష్ గౌడ్ తండ్రి రావులపల్లి శేఖర్ గౌడ్ అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పైలెట్ రోహిత్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి శేఖర్ గౌడ్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సంతోష్ గౌడ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తాండూరు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ పంజుగుల శ్రీశైల్ రెడ్డి , పార్టీ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింలు, సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట రెడ్డి, ప్రశాంత్ గౌడ్ ఉన్నారు.

## అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** జీహెచ్ఎంసీ పరిధిలోని మోండా డివిజన్ లో అభివృద్ధి పనుల పురోగతి పై కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తన కార్యాలయంలో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంజనీరింగ్ , టౌన్ ప్లానింగ్, జలమండలి అధికారులతో డివిజన్ లో పనులు జరుగు తున్న తీరు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, నాలాల అభివృద్ధి వంటి విషయాలపై ఎమ్మె ల్యే తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు .ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమీక్ష, సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్దామని ఎమ్మెల్యే అధికారులకు చెప్పారు. ఈ సమీక్షలో నార్త్ జోన్ డిప్యూటీ కమిష నర్ డాకు నాయక్, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇంజనీర్ దీపిక, అసిస్టెంట్ ఇంజనీర్ వరు ణ్ దేవ్, టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్, జలమండలి అధికారులు వినోద్, స్రవంతి, టౌన్‌ప్లానింగ్ సూపర్ వైజర్ హఫీజ్ పాల్గొన్నారు.

## మణికొండలో... సీఎం గన్మెన్‌నంటూ బెదిరింపులు

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డి గన్ మాన్ అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు ఓ ప్రబుద్ధుడు, అంతటితో ఆగకుండా తన భార్యతో చిట్టీలు వేయించి ఆ డబ్బును స్వాహా చేశాడు. ఇది మణికొండ జిహెచ్ఎంసి పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడు మణికొండ క్వార్టర్స్ వెంకటేష్ బాధితుడు మీడియాకు తెలుపుతూ అశోక్ తన భార్యతో చిట్టీలు వేయించేవాడు. ఇలా తన వద్దె చిట్టిలు వేసే సభ్యులు ఉండడంతో వారి దగ్గరనే లక్షలు వసూలు చేసి పంగనామాలు పెట్టిస్తున్నాడని బాధితుడు వెంకటేష్ ఆరోపించారు. ఈ సందర్భంలో తనకు కూడా 2022వ సంవత్సరంలో డబ్బులు అప్పుకు ఇవ్వమని వడ్డీ పెద్ద మొత్తంలో ఇస్తానంటూ నమ్మబలికి కొన్ని నెలలుగా వడ్డీ చెల్లించి ఇప్పుడు అసలు వడ్డీ అడిగితే నేను ఎందుకు ఇవ్వాలి అంటూ నాపైనే రాయదుర్గం పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయించి, నేను సీఎం గన్ మాన్ నందు తనను ఏమీ చేయలేరంటూ భార్యాభర్తలు ఇద్దరు తనపై, తన కుమారిని పై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అశోక్ అతని భార్య శ్రీలక్ష్మి కి చిట్టీల పేరుతో నేనొక్కడినే కాదు బాధితుడిని మరి ఎంతోమంది బాధితులకు చిట్టిల పేరుతో లక్షల్లో డబ్బులు వసూలు చేసి మోసం చేశారని మీడియా ముందు వాపోయాడు. ఈ విషయంపై స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధితుడి న్యాయం కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సంప్రదించగా ఆయన రాయదుర్గం ఇన్స్పెక్టర్కు ఫోన్ ద్వారా సంభాషించి బాధితుడికి న్యాయం చేయాలని కోరాడు. దీనిపై రాయదుర్గం పోలీస్ స్టేషన్లో క్రింది సాయి పోలీసులు మాత్రం తనకు సహకరించడం లేదని బాధితుడు వాపోయాడు తన కూలి పని చేసుకుంటూ ఒక్కో రూపాయి పోగు చేసిన డబ్బు లు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని బాధితుడు మీడియా ముందు వాపోయాడు.

# చిన్నారుల భవిష్యత్తుకు సైబరాబాద్ పోలీసుల భరోసా

### పదే పదే భిక్షాటనకు ప్రేరేపించిన తల్లిదండ్రుల రిమాండ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 04 (జనంసాక్షి) : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో చిన్నారుల భవిష్యత్తుకు మంచి బాటలు వేసే దిశగా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా వారి చిరునవ్వుల వెనుక దాగున్న విషాదాన్ని దూరంచేసి, వారికి ఉజ్వల భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసులు ముందడుగు వేశారు. పలు జాతీయ నాయకుల వేషధారణను భిక్షాటనకు ముసుగుగా వాడుకుంటూ పసిపిల్లల బంగారు భవితను, ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్న తీరుపై సైబరాబాద్ పోలీసులు ఉక్కు పాదం మోపేందుకు పక్కాగా చర్యలకు దిగుతున్నారు. అడుగులు వేస్తున్నారు. ఇటీవల ఐదుగురు మైనర్ చిన్నారులు సైబర్ టవర్ జంక్షన్ వద్ద ఇదే రీతిలో భిక్షాటన చేస్తుండగా సైబరాబాద్ పోలీసులు వారిని అక్కడినుండి క్షేమంగా రక్షించారు. పిల్లల ప్రాణాలను పణంగా పెట్టి వారిని పదే పదే భిక్షాటనకు ప్రేరేపించిన సదరు తల్లిదండ్రులపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి వారిని జైలుకు పంపారు. ఈ క్రమంలో రక్షించిన పిల్లలకు బాలల సంరక్షణ సంస్థల సహకారంతో పునరావాసం కల్పించి, వారికి కొత్త జీవితాన్ని అందించామని సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డిసిపి సృజన కరణం తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రద్దీగా ఉండే పలు కూడళ్లలో చిన్నారులకు మహాత్మా గాంధీ వేషం వేసి, ఒళ్లంతా రంగులు పూసి



వారిని భిక్షాటన చేయిస్తున్న ఘటనలు ఈ మధ్యకాలంలో తరచుగా పోలీసుల దృష్టికి వచ్చినట్లు విశ్వాసనీయ సమాచారం. కేవలం డబ్బు సంపాదనకోసం కన్నవారే తమ పిల్లల హక్కులను కాలరాస్తూ, వాహనాల మధ్య వారిని ప్రమాదంలోకి నెట్టడంపై డిసిపి ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులతో భిక్షాటనకు చేయించచడం చట్టరీత్యా నేరమని, అది తల్లిదండ్రులైనా, సంరక్షకులైనా సరే చట్టం నుండి తప్పించుకోలేరని ఆమె స్పష్టం చేశారు. రంగుల వల్ల కలిగే శారీరక ఇబ్బందులు, రద్దీ ప్రాంతాల్లో ఉండే ప్రాణాపాయస్థితి పిల్లల మానసిక వికాసాన్ని దెబ్బతీస్తాయని ఆమె పేర్కొన్నారు. 'పిల్లలు బడిలో ఉండాలి.. భిక్షాటనలో కాదు' అనే నినాదంతో పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతున్నారని, ఇలాంటి ఘటనలు ఎవరికైనా కంటపడితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ లేదా చైల్డ్ లైన్ నెంబర్ 1098 కు గానీ సమాచారం అందించాలని సైబరాబాద్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎస్సీ విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు వేగవంతం చేయాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04 (జనంసాక్షి):** జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు అందించేందుకు అవసరమైన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల నమోదులో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి, ఎల్డిఎం శివ ప్రసాద్‌లతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సీ విద్యార్థులకు స్కాలర్ షిప్ నమోదు కోసం అవసరమైన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలని తహాసీల్దార్లను ఆదేశించారు. నమోదు నుండి ధృవీకరణ పత్రాల జారీ వరకు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సంబంధిత తహాసీల్దార్లతో సమన్వయం చేసుకుని జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు బ్యాంకు లేదా పోస్టల్ ఖాతాలు తెరిపించడంలో మార్గనిర్దేశం చేయాలని సూచించారు. స్థానిక విద్యార్థుల కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పోస్టాఫీస్‌లో 10 సంవత్సరాలు నిండిన విద్యార్థుల పేరుతో వంద రూపాయలతో ఖాతా ప్రారంభించి స్కాలర్ షిప్ కోసం ఖాతా వివరాలను అనుసంధానం చేయవచ్చని తెలిపారు. ఖాతా ప్రారంభానికి ఆధార్, ఫోన్ నంబర్ ఉంటే సరిపోతుందని వివరించారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన 9, 10వ తరగతి విద్యార్థులు అర్హులని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.5 లక్షల లోపు ఉండాలని చెప్పారు. ఆధార్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, బోనఫైడ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంకు లేదా పోస్టల్ ఖాతా వివరాలతో ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల సందేహాలకు అదనపు కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.



## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన డీసీపీ

**జనంసాక్షి (షాద్‌నగర్) :** శాంతిభద్రతల పరిరక్షణ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా బుధవారం ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని షాద్‌నగర్ పట్టణంలో పలు (సమస్యాత్మక) పోలింగ్ కేంద్రాలను పోలీసు ఉన్నతాధికారులు సందర్శించారు. షాద్‌నగర్ జోన్ డీసీపీ శిరీష తో కలిసి ఏసీపీ లక్ష్మీనారాయణ మరియు పట్టణ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా వివేకానంద కాలనీలోని జెడ్పీహెచ్ఎస్ ఫరూఖ్‌నగర్ మరియు వెంకటేశ్వర కాలనీల్లోని పోలింగ్ లొకేషన్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతులు మరియు వెలుతురు వంటి అంశాలను వారు సమీక్షించారు. భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు స్థానిక పాఠశాల విద్యార్థులతో కాసేపు సంభాషించారు. వారి చదువుల గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు, సామాజిక బాధ్యత మరియు క్రమశిక్షణ పట్ల అవగాహన కల్పించారు. పోలీసు శాఖ ప్రజలకు, విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

యాచారం, జనంసాక్షి: యాచారం మండలం నంది వనపర్తి గ్రామంలో అంబేద్కర్ యూత్ అధ్వర్యంలో మాల్ లైఫ్ స్టార్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామస్తులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితం గా మందులు అందజేశారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండి వినోద్, అంబేద్కర్ యూత్ యూత్ అధ్యక్షులు కొంగ రి యాదగిరి, ప్రధాన కార్యదర్శి యంజాల అంజయ్య, విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, ఉపసర్పంచ్ జెనిగే శ్రీశైలం పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసి భారీ మెజారిటీ అందిచాలి

### వార్డులలో విస్తృతంగా పర్యటన : మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 4(జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పైలెట్ రోహిత్ రెడ్డి బుధవారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 21 మరియు 22 వ వార్డు లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు టిప్పు మరియు భాస్కర్ నివాసంలో ఆ వార్డులకు సంబంధించిన ముఖ్య నాయకులు కార్యకర్తలతో భేటీ అయ్యారు. పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసి భారీ మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. వార్డులోని పలువురు ముఖ్య వ్యక్తుల ఇంటికి వెళ్ళి టిప్పు మరియు భాస్కర్ లకు అవకాశం ఇవ్వాలన్నారు.

ఎలాంటి స్వార్థంలేని టిప్పు మరియు భాస్కర్‌లు గెలిస్తే వార్డులు అభివృద్ధి చెందుతాయని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. మరోవైపు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పైలెట్ రోహిత్ రెడ్డి మున్సిపల్ పరిధిలోని 23 వ వార్డు లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించారు అనంతరం అభ్యర్థి పరిమళ నివాసంలో ఆ వార్డుకు సంబంధించిన ముఖ్య నాయకులు కార్యకర్తలతో భేటీ అయ్యారు. పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసి భారీ మెజారిటీతో పరిమళ ని గెలిపించాలని అన్నారు. కౌన్సిలర్ గా అనుభవం ఉన్న పరిమళ మళ్లీ కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధి చెందుతుందని అన్నారు. వార్డులోని పలువురు ముఖ్య వ్యక్తుల ఇంటికి వెళ్ళి పరిమళ అక్కను అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగలక్ష్మికి మద్దతుగా ఆ వార్డుకు సంబంధించిన ముఖ్య నాయకులు కార్యకర్తలతో భేటీ అయ్యారు. పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసి భారీ మెజారిటీతో నాగలక్ష్మి ని గెలిపించాలని అన్నారు. అనంతరం వార్డులోని పలువురు ముఖ్య వ్యక్తుల ఇంటికి వెళ్ళి నాగలక్ష్మికి అవకాశం ఇవ్వాలని కోరారు.


## కారెక్కిన వెంకటేష్ చారీ....

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గాజీపూర్ మాజీ ఎంపీటీసీ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వెంకటేష్ చారి బుధవారం పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. పైలెట్ రోహిత్ రెడ్డి నాయకత్వంలో పని చేసేందుకు పార్టీలో చేరినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు రమేష్, జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వీరప్ప, ఉప సర్పంచ్ ఎల్లప్ప, చిన్న సంగు, ముస్తఫా, లాలు, అంజి, వెంకట్ గౌడ్, కృష్ణ, వెంకట్, తదితరులు ఉన్నారు.



# శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ విభాగంలో బిల్డర్ హవా

- **ఉన్నతాధికారులతో మిలాఖత్... కోట్ల ప్రభుత్వాదాయానికి గండి**





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** అవినీతి కంపు కొడుతున్న శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం రోజురోజుకీ అవినీతి ఊబిలో చిక్కుకొని పూర్తిగా మసకబారుతుండడం శేరిలింగంపల్లి సర్కిల్ ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దశాబ్దాలుగా అనేక విమర్శలు, ఎన్నో ఆరోపణల వలయంలో చిక్కుకున్న శేరిలింగంపల్లి సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం ఇప్పటికి తన తీరు మార్చుకోకపోగా మరింతగా అవినీతిని పెంచి పోషిస్తూ ఏకంగా కొంతమంది భవన నిర్మాణ యజమానులను వెనకేసుకొస్తు ఒడడం సభ్య సమాజాన్ని విస్మయానికి గురిచేస్తుంది. ఇందులో విచిత్రం ఏమిటంటే పట్టణ ప్రణాళిక విభాగం లోని కొంతమంది అవినీతి ఉన్నతాధికారులు నేరుగా సదరు అవినీతి బిల్డర్ లతో కలిసిపోయి వారే తెర వెనక చక్రం తిప్పుతున్నారనే కొత్త ఒరవడి కనిపిస్తుండడం.

**ఆ బిల్డర్ ఆడిందే ఆట పాడిందే పాట**

గత కొన్నేళ్లుగా శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో భవన నిర్మాణ దారునిగా కొనసాగుతున్న ఓ వ్యక్తి తన పనులు చక్కబెట్టుకోవడానికి ఏకంగా పట్టణ ప్రణాళిక అవిభాగం ఉన్నతాధికారులతోనే లోపాయి గారి ఒప్పందాలను ఏర్పాటు చేసుకొని యదేచ్ఛగా తన అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించి సమాంతర పాలన కొనసాగిస్తున్నాడని జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయం పరిధి ఇతర విభాగాల సిబ్బంది బాహాటంగా చెప్పుకుంటూ ఉండడం సదరు అవినీతి తిమింగళం దాష్టీకాన్ని చెప్పకనే చెబుతోంది. కొండాపూర్ డివిజన్ పరిధి రాఘవేంద్ర, రాజరాజేశ్వరి కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, శేరిలింగంపల్లి డివిజన్ పరిధి సుదర్శన్ నగర్ కాలనీలో ఆ అవినీతి బిల్డర్ ఇప్పటికే పదుల సంఖ్యలో భారీ అక్రమ నిర్మాణాలను పూర్తి చేసి ఇతరులకు కట్టబెట్టినట్లు తెలుస్తోంది. ఒక్కో భవనంలో కోట్లాది రూపాయలను కొల్లగొట్టిన అవినీతి చేప శేరిలింగంపల్లి సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం ఉన్నతాధికారులకు సైతం భారీ ముడుపులను అందజేసి వారిని తన గుప్పిట్లో పెట్టుకున్నట్లు స్థానిక ప్రజలు స్పష్టం చేస్తున్నారు. సర్కిల్ ఉన్నతాధికారులే బిల్డర్ కు అన్ని రకాలుగా మద్దతును అందజేస్తూ చేదోడువాదోడుగా నిలుస్తుండడంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన బిల్డర్ పరోక్షంగా కోట్ల రూపాయలను వెనకేసుకున్నట్లు ఆయా ప్రాంతాల సహచర బిల్డర్లు విమర్శలు గుప్పిస్తున్నారు. బాహ్య ప్రపంచంలో కనిపించకుండా షాడో పాత్రలు తన కార్యకలాపాలను నిర్వహిస్తున్న బిల్డర్ కు సంబంధించిన పనులను పట్టణ ప్రణాళిక విభాగం కీలక అధికారి చక్కబెడుతుండడంతోపాటు అతని అవినీతిని బయటకు రాకుండా ఓ దశలో క్రింది స్థాయి సిబ్బందిని సైతం బెదిరింపులకు గురి చేస్తున్నట్లు, అవినీతి భవనాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా తీవ్రమైన ఒత్తిళ్లను కలిగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే శేర్లింగంపల్లి సర్కిల్ ఏసిపి పై తీవ్ర విమర్శలు నెలకొని ఉన్న నేపథ్యంలో అక్కడక్కడ బయటపడుతున్న అవినీతి బాగోతాలు శేరిలింగంపల్లి సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం శోభను మరింత దిగజారుస్తూ పూర్తిగా అవినీతి కూపంలో మునిగిపోయిందని స్థానికులు దుయ్యబడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో సైతం శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ప్రక్షాళన చేసే నిబద్ధత కలిగిన అధికారి, పాలన యంత్రాంగం లేదనే వాదనలకు బలం చేకూర్చే విధంగా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులపై గట్టి చర్యలు తీసుకున్న దాఖలాలు మచ్చుకైనా కనిపించడం లేదంటే అతిశయోక్తి లేదు!

# భాజపా జాతీయ అధ్యక్షునికి ఘన స్వాగతం

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** భాజపా రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాగత కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయింది. పిల్లర్ నంబర్ 294, శివరాంపల్లి నుంచి సుమారు 50 బైక్‌లతో ప్రారంభమైన స్వాగత ర్యాలీ క్రమశిక్షణతో సాగి, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, శంషాబాద్‌కు విచ్చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు ఐక్యతను, పార్టీ బలాన్ని స్పష్టంగా చాటారు. ఈ కార్యక్రమంలో వై. శ్రీధర్, సత్యనారాయణ ముదిరాజ్, కోరని సదానంద్, హరి కిషన్ జి, సోల్కర్ రెడ్డి, వనిత రెడ్డి, ఎస్.విఠల్, రాహుల్ రెడ్డి, నాగమణి, అశోక్ రెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**అత్తాపూర్ బిజెపి అధ్యక్షుడు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో...**

జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కి ఘన స్వాగతం పలకడానికి అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ స్వాగత కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమురయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడం సుధాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయ్, జిల్లా అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్, జయానంద్ రెడ్డి, రమేష్, సిద్దేశ్వర్, కిట్టు జి రాజు, తదితరులు పాల్గొన్నారు.

**బండ్లగూడ జాగీర్ బిజెపి అధ్యక్షుడు**



కొండ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో... నితిన్ నబీన్‌కు స్వాగతంగా మల్లారెడ్డి, మహాలింగం గౌడ్, కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేఖర్ ముదిరాజ్, భీమా అర్జున్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మణికొండలో... మణికొండ డివిజన్ భాజపా అధ్యక్షుడు బి. రవి కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మణికొండ, నెక్నాపూర్ డివిజన్‌కు భాజపా కార్యకర్తలు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంకి బయలుదేరి, జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేంద్ర రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, మాజీ కో ఆప్షన్ నెంబర్ జె సిద్ధప్ప, మాజీ ఎంపీటీసీ ఎం. రాఘవరెడ్డి, జనరల్ సెక్రటరీలు వినోద్, శివరాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట చారి, ఆనంద్ రావు, మధు ఓర్స్, ఆయన ఓబీసి మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బి. శివ కుమార్, శంకర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.





# వాహనాల ముమ్మర తనిఖీ

**వాహనదారులు నిబంధనలు పాటించాలి: కొందుర్గు ఎస్ఐ ఎల్, రవీందర్ నాయక్**

**కొందుర్గు, (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న ముఖ్య కూడలిలో ఎస్.ఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసుల బృందం ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు ప్రయాణికులు సీటు బెల్టు పెట్టుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు (రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్) లేని వాహనదారులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని మరియు అతివేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని ఎస్.ఐ వాహనదారులను హెచ్చరిస్తున్నారు. నిబంధనల ప్రకారం వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్ల గురించి కూడా అధికారులు తనిఖీలు చేస్తున్నారు.

# ప్రగతి పథంలో హయత్‌నగర్ డివిజన్

- మౌలిక వసతుల అభివృద్ధే తన లక్ష్యం
- సిసి రోడ్ల శంకుస్థాపనలో పాల్గొన్న
- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్, ఫిబ్రవరి 04 (జనం సాక్షి) :** హయత్ నగర్ డివిజన్ లోని శివశక్తి నగర్‌లో 16.50 లక్షలు, సూర్య తేజ కాలనీలో 23.50 లక్షలు, విద్యా నగర్ కాలనీలో 43 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్ల పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీ వాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని వారు తెలిపారు. డివిజన్ వాసులు చాలా రోజుల సమస్యను నెరవేర్చుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని వారు అధికారులకు ఆదేశించారు. ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడి, వర్షా కాలంలో ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.

ప్రజల సహకారంతో హయత్ నగర్ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా



తీర్చిదిద్దుతామని వారు తెలిపారు. ప్రతి వీధి అభివృద్ధి చెందితేనే డివిజన్ మొత్తం అభివృద్ధి చెందుతుందని, హయత్ నగర్‌ను సౌకర్యవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. కార్పొరేటర్‌గా తమ పదవీ కాలం ముగియనున్నప్పటికీ, గత ఐదేళ్లుగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించినట్లే, రాబోయే రోజుల్లో కూడా ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు సంఘీ అశోక్, వివిధ కాలనీల అధ్యక్షులు ఏర్ర శ్రీకాంత్, పార్వతీపురం నరేందర్, నీట్టు సత్తయ్య, సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి.. ఆశీర్వదించండి.

- అభివృద్ధికి పట్టం కడితే...మరింత అబివృద్ధికి కృషి
- 24వ వార్డు బిజేపీ కౌన్సిలర్ అభ్యర్థి సాహు శ్రీలత లక్ష్మీకాంత్



**తాండూరు ఫిబ్రవరి 4(జనంసాక్షి) :** అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని 24వ వార్డు బిజేపీ కౌన్సిలర్ అభ్యర్థి సాహు శ్రీలత లక్ష్మీకాంత్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం 24 వార్డులో భారతీయ జనతా పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి సాహు శ్రీలత లక్ష్మీకాంత్ వార్డులో విస్తృతంగా ప్రచారం చేసి ప్రతి ఒక్కరిని కలుస్తూ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి సాహు శ్రీలత లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఆశీర్వదిస్తే గతంలో కంటే మరింత అభివృద్ధికి పాటుపడుతామన్నారు. వార్డుపై అవగాహన లేని వ్యక్తులను నమ్మి మోసపోవద్దు అని చూపించారు. ఎన్నికల సమయంలోనే అందరూ వస్తుంటారు పోతుంటారు నేను మాత్రం పక్కా స్థానికు రాలిన ని గుర్తు చేశారు. పార్టీలకతీతంగా వార్డును అంచలంచెలుగా పరిచామన్నారు. మరోసారి అవకాశం ఇస్తే మరింత అబివృద్ధి చేస్తామని వేల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగీర్‌ను హైదరాబాద్‌లో విలీనం చేయొద్దు

**బండ్లగూడ జాగీర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ళ నాగరాజు**





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి4(జనంసాక్షి) :** బండ్లగూడ జాగీర్‌ను బలవంతంగా హైదరా బాద్ జిహెచ్ఎంసి పరిధిలో కలపాలనే ప్రయత్నాలను స్థానిక ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని బండ్లగూడ జాగిర్స్ బిఆర్ఎ అధ్యక్షు డు రావుల కోళ్ళ నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాన్ని పక్కనపెట్టి రాజకీయ లాభాల కోసం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల నగర పరిపాలనలో గందరగోళం పెరుగుతోందని వారు ఆరోపించారు. బండ్లగూడ జాగీర్ అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజల అవసరాలు సైబరాబాద్ పరిధితోనే సహజంగా అనుసంధానమై ఉన్నాయని, అదే పరిపాలనా వ్యవస్థ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపించిందని ప్రజలు స్పష్టం చేశారు. హైదరాబాద్ లో విలీనం చేస్తే స్థానిక సమస్యలు మరుగున పడే ప్రమాదం ఉండటంతో పాటు అభివృద్ధి పనులు ఆలస్యం అవుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం పరిపాలనా నిర్ణయం కాదని, ప్రజల గౌరవం ప్రాంత ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని పేర్కొన్నారు. తమ ప్రాంత భవిష్యత్తుపై ఎలాంటి రాజకీయ ప్రయోగాలు సహించబోమని తేల్చిచెప్పారు. ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న ప్రజల అభిప్రాయమే తుది నిర్ణయం కావాలని, రాజకీయ లాభనష్టాల కోసం బండ్లగూడ జాగీర్‌ను బలిపశువుగా చేయొద్దని డిమాండ్ చేశారు. సైబరాబాద్ పరిధిలోనే బండ్లగూడ జాగీర్ కొనసాగాలన్నదే ప్రజల స్పష్టమైన డిమాండ్ అని ఆయన తెలిపారు.

# కార్మికులకు మరణశాసనంగా 4 లేబర్ కోడ్స్

**సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్**

**నిజాంపేట్ ఫిబ్రవరి 4 (జనం సాక్షి) :** కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని 12వ తేదీ జరగనున్న దేశవ్యాప్త సమయం జయప్రదం చేయాలన సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతంలో 12వ తేదీ జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పారిశ్రామిక ప్రాంతా సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ నిరసన కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతంలో సమ్మె జయప్రదం కావాలని కోకోకోలా చౌరస్తా అరబిందో ఫార్మా లైన్ బాచుపల్లి బొల్లారం చౌరస్తా, పారిశ్రామిక ప్రాంత

కూడళ్ళలో 12 ఫిబ్రవరి జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని ప్రచార కార్యక్రమం నిరసన కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమలతో సంఘటిత మరియు అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు చితికి పోతాయి అన్నారు. కార్పొరేట్లు లాభాలు పోగేసుకునే విధంగా మార్గం సుగమం అవుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నేతృత్వంలోని కార్మిక చట్టాలను నియంతృత్వంగా దౌర్జన్యపూరితంగా కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుని కార్మికులకు నష్టం కలిగించే విధంగా పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా మార్చేసింది అన్నారు. లేబర్ కోడ్స్



అమలుతో కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితమయ్యే హక్కు, నిరసనలు, సమ్మె చేసే హక్కుల మీద కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందన్నారు. కార్మికుల ఉద్యోగ భద్రత పట్ల యాజమాన్యాల యొక్క బాధ్యత లేకుండా తొలగిపోయాయన్నారు. కనీస వేతనాలు అమలు, పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా విచ్చలవిడిగా కాంట్రాక్ట్ కార్మికులను నియమించు కునే విధంగా చట్టం చేసినట్లు అయ్యిందన్నారు. పెట్టుబడిదారులు కార్పొరేట్ యజమానులు కార్మికుల శ్రమని ,దేశ సంపదను దోచుకునేందుకు, కొల్లగొట్టేందుకు, కార్మికులను బానిసత్వంలోకి నెట్టేందుకే ఈ లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అన్నారు. కావున ఫిబ్రవరి 12 జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి లేబర్ కోడ్స్ రద్దు చేసే విధంగా అందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ నాయకులు రాంబాబు మరియు ఏఐసిటియు నాయకులు దానయ్య సిఐటియు గోవర్ధన్ రెడ్డి జోయల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొడంగల్‌లో సీఎం కప్ పోటీలు

### జిల్లా యువజన క్రీడాకారుల అధికారి సత్తార్



**కొడంగల్, ఫిబ్రవరి 04(జనంసాక్షి) :** రెండో విడత సీఎం కప్ పోటీలలో భాగంగా మండల స్థాయి క్రీడలు పోటీలు ముగించుకొని ఫిబ్రవరి 5వ తేదీ న కొడంగల్ లో నియోజకవర్గం స్థాయి లో ఉత్సాహంగా ఉల్లాసంగా క్రీడల పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సత్తార్ తెలియజేశారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నేడు జిల్లా పరిషత్ ఉన్నత బాలుర కొడంగల్ మైదానం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా లైవ్ స్ట్రీనింగ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం నడుస్తోందని అన్నారు. కొడంగల్ నియోజకవర్గ ప్రజలందరూ వచ్చి ఈ ప్రోగ్రాంను విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## వీధి వ్యాపారులపై హైడ్రా అధికారుల దౌర్జన్యం తగదు



**నిజాంపేట్ ఫిబ్రవరి4 (జనంసాక్షి) :** ప్రగతి నగర్ సమీపంలోని అంబీర్ చెరువు పక్కల చిన్నచిన్న కొట్టు పెట్టుకొని జీవన ఉపాధి కోసం మాంసం,చాపలు రొయ్యలు అమ్ముకునే వ్యాపారులపై హైడ్రా అధికారుల దౌర్జన్యశీ తగదని, సిఐటియు బాచుపల్లి మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రోడ్డు పక్కల ఇబ్బందిగా అనిపిస్తే చెరువు పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాల్లో వాళ్లకు ప్రత్యమ్నయం చూపించకుండా ఈ వ్యాపారులపై దౌర్జన్యం చేయడం అది సరైన పద్ధతి కాదని తెలిపారు. అక్కడి నుండి చిరు వ్యాపారులను తొలగిస్తే వాళ్ల కుటుంబ జీవన ఉపాధి కూలిపోతుంది. రోడ్డు పక్కన నిలబడి ప్రజలకు అవసరాలు అయ్యే సరుకులు అందిస్తూ తమ ఆరోగ్యాల గురించి ఆలోచించకుండా వాళ్ల కుటుంబ జీవనం గురించి అనేక కష్టాలు పడుతున్న కార్మికులకు అండగా నిలబడవలసిన హైడ్రా అధికారులు దౌర్జన్యం చేయడం సరి కాదన్నారు చెరువు పక్కనే ఉన్న ఖాళీ స్థలాలను చిరు వ్యాపారులకు కేటాయించిన తర్వాతనే మరో చోటికి తరలించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, హైడ్రాధికారులకు విజ్ఞప్తి చేశారు. దుకాణదారులు సైతం.వాళ్ల ద్వారా వచ్చే వేస్టేజిని వెయ్యడానికి వేరే కల్పించుకొని చెరువులో వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## తల్లిలాంటి భారతీయ జనతా పార్టీకి కన్నీటితో రాజీనామా

### పిఏ విక్రం చేతిలో ఎంపి కీలుబొమ్మ
### దొంగలకు అవకాశం ఇస్తే పార్టీ భ్రష్టు పట్టి అవకాశం
### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్

**తాండూరు ఫిబ్రవరి 4(జనంసాక్షి) :** తల్లి లాంటి భారతీయ జనతా పార్టీకి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్ రాజీనామా చేశారు.బుధవారం పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ గడ్ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే నాయకులకు బిజెపిలో గుర్తింపు లేకుండా పోయిందని అన్నారు. సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే పార్టీ బిజెపి అని నమ్మి తన తండ్రి సత్తయ్య గౌడ్ ఆశయ సాధన కోసం సంవత్సరాలుగా బీజేపీలో కొనసాగానని, కొందరు నాయకులు బిజెపి పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు.తన కుటుంబానికి కాదని మున్సిపల్ ఎన్నికల్లో అనర్హుడికి పార్టీ టిక్కెట్ ఇచ్చారని విమర్శించారు.మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అనర్హుడుగా ఉన్న నాగారం మల్లేశం విషయంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని అన్నారు. బిజెపి పార్టీలో పని చేసే వారికి గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేసి ఓటు చోరీకి పాల్పడిన వ్యక్తికి కౌన్సిలర్ టికెట్ కేటాయించారని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాలో బిజెపి పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని పార్టీకి రాజీనామా చేస్తున్నానని కన్నీరు ఖార్చారు.కన్నతల్లి లాంటి పార్టీ ని విడుకోవడం బాదకరం అయిన తప్పడంలేదన్నారు. భారతీయ జనతా పార్టీలో వర్గపోరు కొనసాగు తుందని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ లో పనిచేసే వారికి గుర్తింపు లేదన్నారు.



## చేనేత కార్మికుల రుణమాఫీ నిధులను వెంటను విడుదల చెయ్యండి

### వనం శాంతి కుమార్, ముషం నరహరి



**హయత్ నగర్, (జనంసాక్షి) :** చేనేత కార్మికులకు ఋణమాఫీ అమలు చేయుటకు వీలుగా 16,26,60,000-00 రూపాయల నిధులు విడుదల చేయాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ విద్యా సాగర్ కి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి లు వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సెప్టెంబర్ యల్‌బి నగర్‌లో జరిగిన పద్మశాలి సంఘం సభలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు లక్ష లోపు బ్యాంక్ ఋణాలను మాఫీ చేస్తానని ప్రకటించి ఏడాదిన్నర దాటిందని వారు అన్నారు. ఋణమాఫీకి సంబందించిన 33 కోట్ల రూపాయలకు జీవో ఇచ్చి చేతులు దులుపుకున్నారు. చేనేత కార్మికులు కన్నులు కాయలు కాచేలా ఎదురు చూసి చూసి 2025 నవంబర్ 20 వ తేదీన కమిషనర్ కార్యాలయం నాంపల్లి ముందు ధర్నా చేస్తామని ప్రకటించిన తరువాత ఇంటలిజెన్సీ రిపోర్ట్ తో ప్రభుత్వ యంత్రాంగం కదిలి ధర్నాకు ఒక రోజు ముందు 33 కోట్ల రూపాయలు విడుదల చేసిందని వారు తెలిపారు. 2025 నవంబర్ 20 వ తేదీన కమిషనర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో పాల్గొన్న అయిదు వేల మంది చేనేత కార్మికులతో కమిషనర్ శైలజా రామయ్యర్ ఐఏఎస్ కు ఋణ మాఫీకి 48 కోట్ల రూపాయలు కావలయును ఇప్పుడు 33 కోట్ల రూపాయలు వచ్చినవి. ఇంకా పదిహేను కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి తెప్పించి ఇస్తామని వారు హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయని త్వరగా ఋణ మాఫీ అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం ప్రతినిధులు కోరగా అదే రోజు హ్యాండ్ లూమ్ టెక్స్ టైల్ జిల్లా కార్యాలయా లకు 27.14 లక్షల రూపాయలను పంపించటం జరిగిందని. ఈ లోగా గ్రామ పంచాయతీ నోటిఫికేషన్ రావడంతో ఆగిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హామీ ఇచ్చిన ప్రకారంగా కమిషనర్ చొరవ తీసుకుని ప్రభుత్వం నుండి జీవో ఆర్ టి నెంబర్ 07 తేది 13-01-2026 ద్వారా 16,27, 60,000-00 హ్యాండ్ లూమ్ టెక్స్ టైల్ శాఖకు పంపించాలని ఆర్థిక శాఖకు పంపినారు. మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయని ఓట్ల లబ్ధి పొందటం కోసం మున్సిపాలిటీ లలో ఉన్న చేనేత కార్మికులకు ఋణ మాఫీ చేయటం సంతోషదాయకమైన విషయమే, అదే విదంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చేనేత కార్మికులకు తక్షణమే నిధులు విడుదల చేయాలని వారు కోరారు. చేనేత పారిశ్రామిక సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ ఋణమాఫీ, 12 సంవత్సరాల నుండి ఎన్నికలు జరుపకుండా ఉన్న సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని, షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత సమస్యల సాధన కోసం మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని వారు చేనేత కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

## రెడ్డి - మున్నూరుకాపు స్మశానవాటిక అభివృద్ధికి రూ.38 లక్షల నిధులు మంజూరు

**ఉప్పల్, ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** ప్రతి స్మశాన వాటికలో కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ లోని రెడ్డి - మున్నూరు కాపు స్మశాన వాటికలో ఇప్పటివరకు 1 కోటి 50 లక్షల తో అభివృద్ధి పనులు పూర్తి చేశాము అన్నారు. ఇపుడు ఆఫీస్ రూమ్, ఇతర అభివృద్ధి పనులకు రూ.38 లక్షల నిధులు మంజూరు అయ్యాయి అని చెప్పారు.కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి రెడ్డి - మున్నూరు కాపు స్మశాన వాటిక కమిటీ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు మేకల హనుమంత్ రెడ్డి ,గోనె ప్రభాకర్ రెడ్డి ,గిరి రామకృష్ణ ఐనాలా వెంకటేష్ , రాజు,మేకల దయాసాగర్ రెడ్డి,పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మందుముల అంజి రెడ్డి,గోనె ప్రేమ్ సాగర్ రెడ్డి,సల ప్రభాకర్ రెడ్డి,మేకల శరత్ రెడ్డి మేకల సామవేద్ రెడ్డి,గోనె కృష్ణ రెడ్డి ,ఐనాలా వెంకటేష్,సిద్ధు,రోకటి నర్సింగ్,రామ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.



## నవాబుపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ



**నవాబుపేట్, ఫిబ్రవరి 4 ( జనం సాక్షి) :** నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని బుధవారం నవాబు ప్రభుత్వ కళాశాలను ఆకస్మిక తనిఖీ షేసినఇంటర్మీడియట్ వికారాబాద్ జిల్లాఅధికారిశంకర్ ఆకస్మిక తనకి చేసినసందర్భంగా ప్రాక్టికల్ పరీక్ష వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య కీలకమైనదని అన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే కష్టపడి చదువాలన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షలను ఎదుర్కొనే విధంగా వారికి సూచనలు చేయాలని అధ్యాపకులకు సూచించారు. అనంతరం కళాశాలలో మైనర్ రిపేర్ వర్క్స్ ప్రగతిని పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్ సురేశ్వర స్వామి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా ఇంటర్ విద్యాధికారి దృష్టి కి తీసుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనాథ్, ఉషారాణి, రవీందర్ నాయక్, కరుణాకర్, మధుసూదన్ రెడ్డి, శివ కృష్ణ,కీర్తి శామ్యూల్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ ట్రస్ట్‌కు లక్ష్మీబాయి రూ.4 లక్షల విరాళం అందజేత

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి4(జనంసాక్షి) :** జిహెచ్ఎంసి 123వ డివిజన్ హైదర్షాకోట్ పరిధిలోని కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్‌కు లక్ష్మీ బాయి రూ.4 లక్షలు విరాళంగా అందజేశారు. గతంలో ఆమె అక్క కూతురు పి. లావణ్య బాయి అమెరికా నుండి వచ్చిన సందర్భంగా ట్రస్ట్‌ను సందర్శించి, అక్కడ జరుగుతున్న కార్యక్రమాలపై అభినందన వ్యక్తం చేశారు. ట్రస్ట్ కార్యక్రమాలకు తమ వంతు సహాయంగా బుధవారం చెక్కును మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి సమక్షంలో ట్రస్ట్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ తరపున మేనేజర్ మూర్తి , శ్రీనివాస్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



# న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలి

## సిపిఐ అబ్దుల్లాపూర్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్

**అబ్దుల్లాపూర్మెట్, ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** న్యాయవ్యవస్థకు కీలకమైన భూమిక పోషిస్తూ, పీడిత ప్రజలకు న్యాయం అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న న్యాయవాదులకు సమాజంలో తగిన రక్షణ లేకుండా పోయిందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అబ్దుల్లాపూర్ మెట్టు మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువ న్యాయవాది స్వప్న, చేవెళ్ల కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తుండగా బుధవారం దారుణ హత్యకు



గురవడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనను సిపిఐ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా అజ్మీరా హరిసింగ్ నాయక్ మాట్లాడుతూ, ఇటీవల దేశవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు, హత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు న్యాయం అందించేందుకు న్యాయవాదులు ధైర్యంగా పోరాడుతున్న సమయంలో, వారిపై దాడులు చేయడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. గతంలో తెలంగాణ రాష్ట్రం మంథనిలో న్యాయవాది వామన్ రావు దంపతుల హత్య ఘటన ఇంకా మరిచిపోకముందే, ఇప్పుడు యువ న్యాయవాది స్వప్న హత్య జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ దారుణ ఘటనకు పాల్పడిన హంతకులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో న్యాయవాదులపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టంను తీసుకురావాలని ఆయన మరోసారి డిమాండ్ చేశారు.

# ఆసియా క్రీడలకు తెలంగాణ సెయిలర్లు ఈశ్వ, లహరి

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 04 (జనం సాక్షి)** : సరైన ప్రోత్సాహం, పట్టుదల ఉంటే ఏ స్థాయికైనా ఎదగవ చ్చని నిరూపిస్తున్నారు తెలంగాణకు చెందిన ఇద్ద రు బాలికలు. నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన సురగాని ఈశ్వ, కొమ్మరవెల్లి లహరి ఇప్పుడు సెయి లింగ్ క్రీడలో అద్భుతాలు సృష్టిస్తూ, 2026 ఆసి యా క్రీడల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించే దిశగా దూసుకెళ్తున్నారు. యాదాద్రి-భువనగిరి జిల్లా, మోటకొండూర్ మండల మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల(బాలికలు) విద్యార్థి ని సురగాని ఈశ్వ(14) చదువుతోంది. ఏళ్ల లహరి (15) సికింద్రాబాద్‌లోని ఉద్భవ్ స్కూల్‌లో చదువు తోంది. ఈ ఇద్దరు క్రీడాకారిణులు తమ మెంటర్, కోచ్ సుహైమ్ షేక్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతు న్నారు. ప్రస్తుతం లహరి 'స్కిప్పర్'గా, ఈశ్వ 'క్రూ' గా వ్యవహరిస్తున్నారు. వీరిద్దరూ ఈ ఏడాది జపాన్ లోని నగోయాలో జరగనున్న ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ ఉమా కాశీ విశ్వనాధుని 4వ వార్షికోత్సవం



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి4(జనంసాక్షి) :** మణికొండ డివిజన్‌లోని భాగ్యలక్ష్మి కాలనీ శ్రీ శ్రీ ఉమా కాశీ విశ్వనాధుని ఆలయంలో బుధవారం 4వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి కాలనీ చైర్మన్ ఎం. వెంకటేశ్వర్ రెడ్డి, అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జి.డి. నాయుడు, జాయింట్ సెక్రటరీ పి. రాజలింగం, ట్రెజరర్ కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎం. రంజిత్ మెహర్, ఎం. కిషన్ రెడ్డి, పి. నాగరాజు, ఎస్. శ్రీనివాస్, కే. బాల్ రెడ్డి, ఎస్. ఆంజనేయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకర్ల నరేందర్ రెడ్డి భక్తులకు ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రవికాంత్ రెడ్డి, శ్రీకాంత్ స్వామి, సిద్ధప్ప, రాజేష్, సి. బీరప్ప, ఎం. రాఘవరెడ్డి, మధు, వినోద్, నర్సింగ్ రావు, బి. శివకుమార్, రమేష్, రంగబాబు, శివరాంరెడ్డి సహా పలువురు భక్తులు పాల్గొన్నారు.

# వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ

## నిమ్స్‌లో ఉచిత స్క్రీనింగ్ శిబిరం

**ఖైరతాబాద్ (జనం సాక్షి) :** వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా నిమ్స్ మెడికల్ ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన ర్యాలీ, ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ సంవత్సరం థీమ్ 'యునైటెడ్ బై యూనిక్' నిమ్స్ బంజారాహిల్స్ ప్రాంగణం నుండి పంజాగుట్ట గేట్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని నిమ్స్ డైరెక్టర్ డా. భీరప్ప నగరి ప్రారంభించారు. విభాగాధి పతులు, వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. లెర్నింగ్ సెంటర్‌లో జరిగిన అవగాహన సభలో డైరెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిమ్స్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక క్యాన్సర్ నిర్ధారణ, టార్గెటెడ్ థెరపీ మరియు చికిత్సా సదుపాయాలను వివరించారు. ఈ సందర్భంగా డా.సదాశివుడు గుండేటి ముందస్తు గుర్తింపుతో క్యాన్సర్ నయం అయ్యే అవకాశాలపై వివరించారు. డా.సత్యనారాయణ క్యాన్సర్ సేవల్లో సౌకర్యాల మెరుగుదలపై మాట్లాడారు. డా.శాంతివీర్ జి ఉప్పిన్ ఉచిత ఆంకో-పాథాలజీ పరీక్షలపై తెలిపారు. డా.రంగనాథ్ ఆర్ రోబోటిక్




సర్జరీ సదుపాయాలపై వివరించారు. డా.మౌకా మాలిక్ ఇరుకుల్లా ఆధునిక రేడియేషన్ యంత్రం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పారలల్‌గా నిర్వహించిన ఉచిత స్క్రీనింగ్ శిబిరంలో బ్రెస్ట్, సర్వికల్, హెడ్, నెక్ క్యాన్సర్లకు పరీక్షలు నిర్వహించారు. సుమారు 250 మందికి పైగా నమోదు చేసుకోగా, 130 పాప్ స్మియర్ పరీక్షలు డా.రాధికా ఆధ్వర్యంలో, 100 మామోగ్రఫీ పరీక్షలు రేడియాలజీ విభాగం ద్వారా నిర్వహించబడ్డాయి. క్యాన్సర్ లక్షణాలు, ముందస్తు గుర్తింపుపై హ్యాండౌట్లు పంపిణీ చేశారు. కార్యక్రమ నిర్వహణలో పీబీసీఆర్ విభాగాధిపతి డా.శ్రీహరి ఉప్పలప్తి, వారి బృందం విశేష సహకారం అందించారు. ముందస్తు గుర్తింపు, క్యాన్సర్ నివారణ, ప్రజల్లో అవగాహన, అందుబాటు స్క్రీనింగ్ సేవల ప్రాధాన్యాన్ని ఈ కార్యక్రమం ద్వారా నిమ్స్ మరోసారి చాటిచెప్పింది.

# 24వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం

## వార్డు సమస్యలపై ప్రత్యేక దృష్టి

## వార్డులో ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతులు

## ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 4(జనంసాక్షి) :** 24 వార్డుపై ప్రత్యేక దృష్టి సారించామని వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అయన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి బాలకృష్ణారెడ్డిని వార్డు ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి పరుగులు పెట్టిస్తామన్నారు. అదేవిధంగా అద్దె ఇంట్లో నివాసం ఉంటూ ఎవరైనా మృత్యువు సంభవించినట్లయితే అటువంటి వారి పార్థీవ దేహం ఉంచుకొనుటకు మన వార్డులోనే తగిన వసతులు కల్పించి ఒక గది నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. వార్డు ప్రజల సౌకర్యార్థం మౌలిక వస్తులు కల్పించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. వాడు అభివృద్ధి చెందాలంటే కౌన్సిలర్ అభ్యర్థి బాలకృష్ణారెడ్డిని ఆశీర్వదించి ఆదరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అండదండలతో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పుకొచ్చారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీలో ప్రజా స్థలాల ఆక్రమణలు

## నకిలీ ఎల్ఆర్ఎస్‌తో ఐదు అంతస్తుల భవనం స్వాధీనం

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి4 (జనంసాక్షి) :** శ్రీ వెంకటేశ్వర కాలనీలో ప్రజా ఉపయోగ స్థలాలపై జరిగిన ఆక్రమణలు వెలుగులోకి వచ్చాయి. హైడ్రా పరిశీలనలో కమ్యూనిటీ హాల్ స్థలానికి సంబంధించిన ఎల్ఆర్ఎస్ నకిలీ అని తేలింది. 1996లోని టెంటేటివ్ లేఅవుట్‌ను ఆమోదిత లేఅవుట్‌లా చూపిస్తూ భూకబ్జాదారులు కమ్యూనిటీ హాల్, సెప్టిక్ ట్యాంక్ స్థలాలను అక్రమంగా ఆక్రమించినట్లు గుర్తించారు. సెప్టిక్ ట్యాంక్ స్థలం విషయంలో అక్రమ హౌస్ నంబర్ అసెస్మెంట్ ఆధారంగా హెచ్ఎమ్‌డీఏ అనుమతులు పొందినట్లు తేలింది. విచారణ అనంతరం ఆ ఎల్ఆర్ఎస్ నకిలీనేనని హెచ్ఎమ్‌డీఏ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో ఆక్రమిత స్థలంలో నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని హైడ్రా స్వాధీనం చేసుకుంది. కాలనీ అసోసియేషన్ సభ్యులు దాఖలు చేసిన కోర్టు రిట్ పిటిషన్‌తో ఓపెన్ స్పేస్, సెప్టిక్ ట్యాంక్, కమ్యూనిటీ హాల్ స్థలాల పునరుద్ధరణ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.



# మార్నింగ్‌వాక్‌తోనే మరుగున పడ్డ సమస్యలు పరిష్కారం

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు ఫిబ్రవరి 4(జనంసాక్షి) :** మార్నింగ్ వాక్ తోనే మరుగున పడ్డ సమస్యలు పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూరు పట్టణంలోని విలేమూన్స్ గ్రౌండ్‌లో వాకర్స్ తో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కలిసి నడిచారు. అదేవిధంగా పట్టణ ప్రజలతో పాటు మున్సిపల్ కార్మికులతో సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కార్మికులు ప్రతిరోజు చెత్త సేకరణ మరియు డ్రైనేజీ పనుల్లో దృష్టి సాధించాలన్నారు. ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.



# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

## ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి

**న్యూ భరత్ నగర్, సౌత్ స్వరూప్ నగర్‌లలో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు**



**ఉప్పల్ ఫిబ్రవరి 04 (జనంసాక్షి):** అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి గారు పని చేస్తున్నారని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్‌లోని కాలనీలలో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు గా చెప్పారు. జీహెచ్ఎంసీలోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్టుగా చెప్పారు.న్యూ భారత్ నగర్ లో రూ.80 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, రూ.68 లక్షలతో బాక్స్ బ్రెయిన్ నిర్మాణం, సౌత్ స్వరూప్ నగర్‌లో రూ.43 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించిన మంజూరు పత్రాలను ఆయా కాలనీ వాసులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డితో రజితాపరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.కార్యక్రమంలో న్యూ భారత్ నగర్ కాలనీ అధ్యక్షులు జాజుల నగేష్ ,కప్పరి ఎల్లేశ్ కుమార్,సలా ప్రభాకర్ రెడ్డి,పూస మల్లేష్,అన్నపు రెడ్డి వెంకట్ రెడ్డి,గంధం సంపత్ గౌడ్,పంగ నర్సింహా రెడ్డి,ఉప్పల జగన్ చలపతి రావు మోహన్, ,చాపల,శీను ,వినోద్,జాల వెంకటేష్ ,నరేష్ యాదగిరి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రాజకీయ రంగు మంచిది కాదు

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 4 ( జనం సాక్షి)**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిది,జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి(శ్రీవారి) దేవాలయ ప్రాంగణంలో అఖిలపక్షం పేరుతో కొంతమంది నాయకులు ఆలయ పాలకమండలి పై మంగళవారం ఆదరా బాదరగా సమావేశం ఏర్పాటు చేసి నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని కమిటీ చైర్మన్ కానుగంటి నరేందర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు సభ్యులు తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు బుధవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ్యుల తోపాటు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని మాట్లాడారు.ఆలయ సమీపంలో నూతనంగా వెలుస్తున్న ఒక ఆలయం పేరుతో తాము డబ్బులు వసూలు చేశామని బహిరంగంగా అనడం తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు.కొంతమంది నాయకులు వక్రబుద్ధి తో పనిగట్టుకుని స్థానిక ప్రజా ప్రతినిధి పై,పాలకమండలి పై బురద జల్లాలనే ప్రయత్నం చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని వారు ఘాటుగా ప్రశ్నించారు.శ్రీవారి ఆలయ అభివృద్ధి కోసం నూతనంగా నిర్మిస్తున్న (సాహస అర్జున)ఆలయ సభ్యులు లిఖితపూర్వకంగా చెక్కును ఆలయ ఈఓ. అధికారికి అందజేశారని ఇది ఆలయ పాలకమండలి సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులకు తెలిసిందేనని వెల్లడించారు. దీనికి సంబంధించి రసీదు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఇకపై ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. అనంతరం కార్పొరేటర్ కొలుకుల జగన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శ్రీవారి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని,రాజకీయ రంగు పులమొద్దని అన్నారు.భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు రాకుండా ఉండడానికి శ్రీవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న అన్ని దేవాలయాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోకి వచ్చే విధంగా సంబంధిత అధికారులు పునఃపరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానికంగా ఉండే తమకు ఎలాంటి సమాచారం లేకుండా కనీసం మీడియా దృష్టికి తీసుకురాకుండా పలువురు నాయకులు చేసిన ఆరోపణలు హాస్యస్పద ఉన్నామన్నారు.ఇటువంటి చిల్లర,మల్లర రాజకీయాలు మానుకొని ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వి.గణేష్,శ్రీవారి ఆలయకమిటీ సభ్యులు వేణు గౌడ్,బుచ్చిరెడ్డి,సునీత,రాజు, స్థానిక నాయకులు డి. పాపులు గౌడ్,సంజీవరెడ్డి,పి. సతీష్ రెడ్డి,డి.సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# భరతనాట్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దేదిప్య గాయత్రి

**వీపనగండ్ల, ఫిబ్రవరి 4 (జనంసాక్షి ) :** వీపనగండ్ల గ్రామానికి చెందిన దేదీప్య, గాయత్రి సహస్ర తెలంగాణ జాగృతి కళాసభ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభ లో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో స్టూడియో 5 విద్యార్థులు దేదీప్య, గాయత్రి సహస్రం భరతనాట్యంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి నిర్వాహకుల చేత అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు.అల్వాల్ లోని జెనసిస్ నోవా స్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి తరగతి చదువుతున్న దేదిప్య, రెండవ తరగతి చదువుతున్న గాయత్రి సహస్ర లకు పాఠశాల డైరెక్టర్ అఖిల రెడ్డి,





పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభా రెడ్డి, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. విద్యార్థులు మాట్లాడుతూ స్టూడియో 5 నృత్య శిక్షణ కేంద్రంలో పూర్ణిమ నృత్య ఉపాధ్యాయురాలు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నామని భవిష్యత్తులో ఇంకా అత్యుత్తమ ప్రదర్శనలు ప్రదర్శించడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా స్టూడియో 5 నిర్వాహకులు చందు, చాందిని లకు కృతజ్ఞతలు తెలిపారు.

# పీడిత ప్రజల గొంతుక మగ్దూం

**వారి పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం : సామిడి శేఖర్ రెడ్డి**



**హయత్ నగర్, ఫిబ్రవరి 04 (జనం సాక్షి) :** స్వాతంత్ర సమరయోధుడు, మహాకవి, కార్మిక నాయకుడు మగ్దూం మొహియుద్దీన్ 118వ జయంతి వేడుకలను సిపిఐ హయత్ నగర్ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మగ్దూం మొహియుద్దీన్ కేవలం ఉర్దూ కవి మాత్రమే కాదు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన గొప్ప విప్లవకారుడని వారు కొనియాడారు. హైదరాబాద్ సంస్థానంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరైన మగ్దూం, పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని వారు అన్నారు. జైలు జీవితాన్ని సైతం లెక్క చేయకుండా, అజ్ఞాతవాసం గడిపి ఉద్యమాన్ని నడిపారని వారు గుర్తు చేశారు. కార్మిక నాయకుడిగా, శాసనమండలి ప్రతిపక్ష నేతగా, ఏఐటీయూసీ నేతగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, నేటి తరం ఆయన అడుగుజాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, కర్నే సుజాత, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు మండల కార్యదర్శి కొప్పుల సరిత, సోషల్ మీడియా కార్యదర్శి మమతా, శాఖ కార్యదర్శులు యమున, గిరి, స్వప్న, రేణుక, విజయ, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగేది లేదు కెసిఆర్ ముద్ర చెరిగేది కాదు



**బిజినపల్లి జనం సాక్షి :** ఎవరు ఎన్ని కుట్రలు చేసి కేసీఆర్ పై ఎన్ని చిల్లర కేసులు పెట్టిన అవన్నీ కెసిఆర్ ను టిఆర్ఎస్ ను గాని ఏమీ చేయలేవని కుట్రలు చేసినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాపు పెరిగేది లేదని కెసిఆర్ ముద్ర చెరిగేది కాదని టిఆర్ఎస్ మండల మాజీ రైతు సమితి అధ్యక్షులు నెలికంటి మహేశ్వర్ రెడ్డి అన్నారు సిట్ట్ విచారణకు హాజరుకావాలని కెసిఆర్ కు నోటీసులు ఇవ్వడంతో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఎన్నో దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాణత్యాగానికి పాల్పడి తెలంగాణను సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ను సిట్టు విచారణ అంటూ వేధించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ఇలాంటి కేసులకు భయపడే వ్యక్తి కెసిఆర్ కాదని అన్నారు. కాంగ్రెస్ అసమర్థతలను కప్పిపుచ్చుకోవడం కోసమే హామీలపై ప్రజల దృష్టిని మరల్చడం కోసమే చిల్లర కేసులు నోటీసులంటూ కేసిఆర్ ను బెదిరించాలని చూస్తున్నారని ఇలాంటి చిల్లర కేసులకు భయపడే వ్యక్తి కెసిఆర్ కాదని పేర్కొన్నారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన రెండేళ్లలో ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అల్లోజీ, కంపెనీల పర్వతాలు, మోహన్, మేస్త్రికృష్ణయ్య, బాలనాగయ్య, శ్రీను, పరశురాములు, రాజు, గఫూర్, రిజ్వాన్, చిరంజీవి, కోటరాజు, బాలపీరు, మధు, ప్రశాంత్, అంజి, సాయిబాబు బి రాజు తదితరులున్నారు.